తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
25- జనవరి
2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



# భట్టి సవాల్

▸ మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

- సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనివే..
- 2018 నుంచే ప్రభుత్వరంగ కంపెనీల్లో సైట్ విజిట్ నిబంధన
- సృజన్ రెడ్డి కంపెనీకి సీఎం రేవంత్‌రెడ్డికి సంబంధంలేదు
- సింగరేణి సంస్థలో ప్రధాన కాంట్రాక్టర్లు
- ఐదుగురు బీఆర్ఎస్‌కు సంబంధించిన వారే ఉన్నారు!
- నాపై రాసిన కథనాలు తప్పు అని రాధాకృష్ణ ఒప్పుకోవాలి
- సొంత ప్రయోజనాల కోసమే సింగారేణిపై తప్పుడు ప్రచారాలు
- సొంత ప్రయోజనాల కోసమే సింగారేణిపై తప్పుడు ప్రచారాలు

**హైదరాబాద్, జనవరి 24 తరంగాలు:**
సింగరేణి బొగ్గు గనుల వ్యవహా రంపై సీబీఐ విచారణ జరగాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్ర`మార్క పేర్కొన్నారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజ నాల కోసమే త ప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. సిం గరేణిపై రాబందులను, గద్దలను, పెద్దలను వాలనివ్వనని ఆయన తెలిపారు. కాంట్రా క్టు ఇచ్చేటప్పుడు సైట్ విజిట్ అనేది తా ము పెట్టిన కొత్త నిబంధనేమీ కాదని, కేం ద్ర ప్రభుత్వరంగ సంస్థలైన కోలిండియా, ఎన్ఎండీసీ, హెచ్‌పీసీఎల్ కంపెనీలతోపాటు ఇతర కేంద్ర ప్రభుత్వం కంపెనీలలో ఇప్పటికే ఈ నిబంధన అమల్లో ఉందని వెల్లడించారు.నైనీ కోల్‌బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే అందులో 20 టెండర్లు బీఆర్ఎస్ హ యాంలోనివే అన్నారు. ఎవరికో లేఖ రా యడమెం దుకు. మాజీ మంత్రి హరీశ్‌రా వు తనకు లేఖ రాస్తే 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో జరిగిన అన్ని టెండర్లు, కాంట్రాక్టుల పైన విచారణకు తాను సిద్ధమ ని, విదేశాల నుంచి సీఎం రాగానే తాను స్వయంగా ఆయనను ఒప్పించి విచార ణకు ఆదేశాలు ఇప్పిస్తానని తెలిపారు. శోధా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సృజన్‌రెడ్డి కంపెనీకి సీఎంకు ఏం

వివరాలు2లో..

నాంపల్లిలో
# భారీ అగ్నిప్రమాదం

## ఫర్నిచర్ షాప్‌లో అగ్గి ఐదుగురి గల్లంతు

లోపలే చిక్కుకుపోయిన వాచ్?మెన్ కుటుంబం
దట్టమైన పొగలతో సహాయక చర్యలకు ఆటంకం
రంగంలోకి రోబో ఫైర్ మిషన్
జేసీబీలతో గోడలు పగులగొట్టి లోపలికి వెళ్లే యత్నం
అర్ధరాత్రి వరకు అదుపులోకి రాని మంటలు



**హైదరాబాద్, జనవరి 24 తరంగాలు:**
హైదరాబాద్‌లోని నాంపల్లి గల ఓ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్, హెచ్ ఫర్నిచర్ గోదాము లో మంటలు చెలరేగి క్షణాల్లోనే నాలుగో అంతస్తు వరకు వ్యాపించాయి. ప్రమాదం మొదట గ్రౌండ్ ఫ్లోర్లో సంభవించి, ఆపై నాలుగు అంతస్తులకు విస్తరించింది. భవ నం లోపల వాచ్‌మెన్ కుటుంబంలోని ఇ ద్దరు చిన్నారులు, ముగ్గురు పెద్దలు చిక్కుకున్నట్లు సిబ్బంది గుర్తించారు. భవనాన్ని మంటలు, దట్టమైన పొగలు కమ్మేయడం తో ఆ ప్రాంతమంతా భీతావహంగా మా రింది. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా మంటలు అదుపులోకి రాకపోవ డం, భవనం లోపల చిక్కుకున్న వారి ఆచూకీ ఇంకా తెలియకపోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మంటల్లో చిక్కుకున్న వారిలో ఇద్దరు చిన్న పిల్లలు ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు లోపల.. గుండెలవిసేలా తల్లిదండ్రుల రోదనభవనానికి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి కుటుంబం మంటల్లో చిక్కుకోవడం అందరినీ కలచివేస్తోంది. ప్రమాద సమయంలో లోపల వాచ్‌మెన్ భార్య, కుమా రులు అఖిల్ (7), ప్రణీత్ (11) సహా మరో ఇద్దరు ఉన్నట్లు గుర్తించారు. మంటల ధాటికి, పొగ తీవ్రతకు బయటకు రాలేక వారు లోపలే చిక్కుకుపోయారు. తమ పి ల్లల ఆచూకీ కోసం బయట తల్లిదండ్రులు, బంధువులు

వివరాలు2లో..

కేసీఆర్, కేటీఆర్
# నా ఛాలెంజ్‌కు సిద్ధమా?

కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ జనవరి 24 తరంగాలు:**
కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరని కేంద్రమంత్రి బండి సంజయ్? ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటన్నారు. సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లేనని.. ఇప్పటికైనా సిట్?కు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుందన్నారు. కేటీఆర్?లో ఇంకా అహంకారం తగ్గలేదని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్ కు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? అన్నారు. ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదాఅని నిలదీశారు. హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బండి సంజయ్? ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాంగ్రెస్?, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయిసింగరేణి సంస్థను కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి

వివరాలు2లో..



అమెరికాలో
# మంచు బీభత్సం

9,000 విమాన సర్వీసులు రద్దు
17 రాష్ట్రాల్లో ష్ట్ర కోట్లమందిపై ప్రభావం
దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించిన అగ్రరాజ్యం

**వాషింగ్టన్, జనవరి 24 తరంగాలు:**
అమెరికాలోని రాకీ పర్వతాల నుంచి తూర్పు తీరానికి వరకు విస్తరించిన ఈ భారీ మంచు తుపాను సుమారు 20 కోట్ల మందిపై ప్రభావం చూపుతున్నది. ఏకంగా 17 రాష్ట్రాల ప్రజలు కేవలం ఇంటికే పరిమితమవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. మంచు బీభత్సం కారణంగా ఏకంగా శని, ఆదివారాల్లో సుమారు

వివరాలు2లో..




# వారికి ఏం క్రెడిట్‌ఉంది

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా 'అమరావతి' ఆగదు
నగరికి కృష్ణా జలాలు తీసుకొస్తాం
'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో చంద్రబాబు

2లో

# డేగ కళ్లు..ఏఐ కళ్లద్దాలు

రిపబ్లిక్ డే వేడుకలపై 'అజ్ఞాలెన్స్' లెన్స్
ఉగ్రమూకలు, నేరస్థుల కదలికలపై డేగ కన్ను
క్షణాల్లో పాత నేరస్థుల డేటా ఎనాలిసిస్
నేరస్థులను గుర్తిస్తే వెంటనే అదుపులోకి..



**న్యూఢిల్లీ, జనవరి 24 తరంగాలు:**
దేశ రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం జరుగ నున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఢిల్లీ పోలీసులు సరికొత్త భద్రతా వ్యూహాన్ని అమ లు చేయనున్నారు. నిఘాలో భాగంగా భద్ర తా బలగాలు, పోలీసులు అత్యంత శక్తిమంతమైన ఏఐ స్మార్ట్ గ్లాసెస్‌ను వినియోగించ నున్నారు. భారత్‌కు చెందిన స్టార్టప్ 'అజ్నాలెన్స్' ఈ ఏఐ గ్లాసెస్‌ను

వివరాలు2లో..

# పోలవరానికి రూ.5,929 కోట్ల నిధులివ్వండి

స్పర్శ్ తరహాలోకి మార్చి ఇస్తామన్న కేంద్రం
సింగిల్ నోడల్ ఏజెన్సీ ద్వారానే కావాలన్న రాష్ట్రం
తాజాగా లేఖ.. త్వరలో నిధుల విడుదల!



5లో

# కేటీఆర్ లీగల్ ఫైట్!

ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు
వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్
ఐదు రోజుల్లోగా స్పందించకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్, జనవరి 24 తరంగాలు:**
: తనపై, తన కుటుంబం పై నిరాధాం మైన, పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు గానూ బీజేపీ ఎంపీలు బండి సంజయ్ కుమార్, ధర్మపురి అర వింద్‌లకు బీఆర్ఎస్ వర్కింగ్

వివరాలు2లో..

విదేశీ ఒప్పందాలతో యువతకు
# కొత్త అవకాశాలు: మోదీ



2లో

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 25, జనవరి 2026

## విదేశీ ఒప్పందాలతో
## యువతకు కొత్త అవకాశాలు: మోదీ

దిల్లీ: ప్రపంచ దేశాలతో భారత్? కుదుర్చుకుంటున్న వాణిజ్య, వలస విధానాల ఒప్పందాలు కూడా దేశ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువతీయువకులు భారత్?లో ఉన్నారని, వారి ఉపాధి అవకాశాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన 18వ రోజ్?గార్? మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 61వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని శనివారం వీడియో కాన్ఫరెన్స్? ద్వారా ప్రధాని ప్రారంభించి ప్రసంగించారు. 'అందుకున్న నియామకపత్రాలను దేశ నిర్మాణం కోసం అందిన ఆహ్వానపత్రాలుగా, సంకల్ప పత్రాలుగా యువత భావించాలి. మీరంతా తోటి ఉద్యోగులతో కలిసి దేశ రక్షణ, ఆరోగ్యం, విద్య, ఇంధన రంగాలను బలోపేతం చేయాలి. రాజ్యాంగానికి కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించాలి. నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే మా సర్కారు లక్ష్యం. ఇందుకోసమే వివిధ రాష్ట్రాల్లో 40 ప్రాంతాల్లో రోజ్?గార్? మేళాలను నిర్వహించాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

2 లక్షల స్టార్టప్?లు.. 21 లక్షల ఉద్యోగాలు

'భారత్?లో స్టార్టప్?లు చాలా బాగా పనిచేస్తున్నాయి. వాటివల్ల లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు ఏర్పడ్డాయి. డిజిటల్? ఇండియా మిషన్? వల్ల భారత ఆర్థిక వ్యవస్థ కొత్త రూపాన్ని సంతరించుకుంది. దేశంలో దాదాపు 2 లక్షల రిజిస్టర్డ్? స్టార్టప్?లున్నాయి. వీటిలో 21 లక్షల మందికిపైగా యువత పని చేస్తున్నారు' అని మోదీ చెప్పారు.

# భట్టి సవాల్

మొదటి పేజి తరువాయి

సంబంధమని ప్రశ్నించారు.నాడు కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కాంట్రాక్టులు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది మీరు కాదా? అని ఆయన ప్రశ్నించారు. సింగరేణి సంస్థ లో ప్రధాన కాంట్రాక్టర్లుగా ఉంటున్న ఐదుగురు బీఆర్ఎస్‌కు సంబంధించిన వారే అ న్నారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రభుత్వంపై, ప్రభుత్వ ఆస్తులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఎవరి కళ్లలో ఆనందం చూసేందుకు తనపై రాధాకృష్ణ ఆవాస్తవ కథనం రాసోరో తెలిదుకానీ.. అది అవాస్తవమని ఒప్పుకోలేదంటే, తన వ్యక్తిత్వ హననంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. శనివారం ప్రజాభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడారువివిధ కంపెనీల్లోనూ సైట్ విజిట్ నిబంధనలు...సైట్ విజిట్ నిబంధన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ ఉన్నదని ఆయన వివరించారు. 2018, 2021, 2023లో కోలిండి యా అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్ (సీఎంపీడీఐఎల్) రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్‌లో ఉన్నదన్నారు. 2018, 2021లో తాము అధికా రంలో ఉన్నామా? అని ఆయన ప్రశ్నించారటెక్నాలజీ గాడ్జెటుదీంతోపాటు ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ జమ్ము, ఐఐఎంబీ బెంగళూరు, హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ లిమిటెడ్, గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎన్ఎల్‌సీ, సైనిక్ స్కూల్ (ఉత్తరఖాండ్), సైనిక్ స్కూల్ కాలికిరి, దీన్‌దయాల్ పోర్ట్ అథారిటీ గుజరాత్, హెచ్‌పీసీఎల్ ఎస్‌పీఎంసీఐఎల్, , మహాత్మాపూలే రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ లిమిటెడ్ ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా సైట్ విజిట్ నిబంధన ఉన్నట్లు వివరించారు.కోలిండియాకు అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ వారు సింగరేణి సంస్థకు సూచించిన టెండర్ నిబంధనలలో సైట్ విజిట్ జరపడం తప్పనిసరి అని పేర్కొన్నదని, సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తున్నదన్నారు. ఈ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వా త కొత్తగా పొందుపరిచారు అన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా కంపెనీల్లో నిబంధన అని, తాము కొత్తగా రూపొందించింది కాదు అని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అల్లుడే సృజన్‌రెడ్డి.సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బావ మరిదికి కట్టబెడుతున్నట్లు ఒక కట్టు కథను ప్రచారం చేస్తున్నారని, వారు పేర్కొన్నట్లుగా సృజన్‌రెడ్డి కంపెనీ శోధా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ దీప్తిరెడ్డి. ఆమె కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కుమార్తె అని, ఆమె భర్త.. ఉపేందర్‌రెడ్డి అల్లుడే సృజన్‌రెడ్డి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ వ్యవహారంలో సీఎంకు ఏం సంబంధమని ప్రశ్నించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా బీఆర్ఎస్ నేతలకు బంధువులు లేదా సన్నిహితులు అని వివరించారు.హరీశ్‌రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమా నాలు ఉన్నట్లయితే తాను వివరించేవాడిని అని, దీనిపై సిట్ విచారణ కావాలని తనకు లేఖ రాస్తే జరిపిస్తానని పేర్కొన్నారు. కేవలం నైనీ బ్లాక్ టెండర్‌పైనే కాకుండా 2014 నుండి నైనీ బ్లాక్, తాడిచర్ల సహా ఇప్పటివరకు జరిగిన అన్ని రకాల టెండర్లపై కూడా విచారణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని ఆయన రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని పేర్కొన్నారు. అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారుతాను అడ్డొస్తున్నాననే తప్పుడు ప్రచారాలు.తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారికి కనీస అవగాహన లేదని, సింగరేణి, తెలంగాణ ఆస్తులపై గద్దలు, రాబందులు రాకుండా తాను కట్టడి చేస్తున్నానని, తనతో వారికి ఇబ్బంది ఉంది కాబట్టే తనపై తప్పు డు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుందని హెచ్చరించారు.రాష్ట్రానికి ఆత్మగా ఉన్న సింగరేణిపై వస్తున్న కొన్ని కట్టుకథలు, రాతలు అంతిమంగా 42 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారుతెలంగాణ పర్యాటకతాను మండుటెండలో పీపుల్స్ మార్చ్ పేరిట నాడు పాదయాత్ర నిర్వహించి సింగరేణి గనులను సందర్శించానని, సింగరేణి కార్మికుల రక్తం, కండ, స్వేదముతో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, బొగ్గు సంపద పైన ఎటువంటి రాబందులు, గద్దలు, పెద్దలను వాల కుండా చూడడమే తన కర్తవ్యమన్నారు. సిం గరేణి బొగ్గు ఉత్పత్తిని, నాణ్యతను మరింత పెంచుకోవాల్సిన అవసరం అత్యంత కీలకమని భట్టి విక్రమార్క తెలిపారుగత పదేళ్లలో కొత్త బొగ్గు గనుల అభివద్ధిలో తగిన ప్రయత్నాలు జరగకపోవడం వల్ల భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయం తగ్గి వేలాది కుటుంబాల ఉపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ రంగంలో మార్పులు, గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యమైన బొగ్గు ఉన్న గనులను త్వరగా సొంతం చేసుకుని ఆపరేష న్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.2018లోనే కోల్ ఇండియా డాక్యుమెంట్ పంపింది..ఈ బొగ్గు గనుల టెండర్ల విషయంలో నిజానిజాలు బయటకు రా వాలని, వాస్తవాలు ప్రజలకు తెలియా ల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై ఇష్టానుసారంగా ఎవరుపడితే వారు మాట్లాడుతున్నారని, సోషల్ మీడియాలో కూడా ప్రచారం జరుగుతుందన్నారు. అందరికీ వాస్తవాలు తెలియాల్సి ఉందని ఆయన ఆయన తెలిపారునైనీ బ్లాక్ కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయాలని, ఆమేరకు ఆ గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టులో బిడ్డింగ్ చేయడానికి అర్హత కల్పిస్తూ, తానేదో కొత్తగా నిబంధనను తీసుకొచ్చింది కాదని, 2018లోనే టెండర్ డాక్యుమెంట్ కోల్ ఇండియా తయారుచేసి పంపించిందన్నారు. హరీశ్ రావు దీనిపై లేఖ రాయడం మంచిదే.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విచారణ చేయిండం మంచిదేనన్నారు. వారి నిర్ణయాలను తాము స్వాగతిస్తున్నామని ఆయన చెప్పారుఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి మాత్రమే కాంట్రాక్టు అప్పగించడానికే ఇలా చేశారంటూ కట్టు కథనాలను, పిట్ట కథలను అల్లి వార్త ప్రచురించారని విమర్శించారు. ఒకాయన కట్టుకథలు రాయడం, వెంటనే ఒకాయన లేఖ రాయడం, మరోకాయన విచారణ జరిపించడమేంట న్నా రు. టెండర్ల విషయంలో రాష్ట్ర ప్రజలకు వేరే సంకేతాలు పోవద్దనే ఉద్దేశం తో టెండర్‌ను రద్దు చేశామని అన్నారు.డీజిల్ సరఫరా విధానంలో..సింగరేణిలో డీజిల్ సరఫరా ను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వా రా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను భట్టి విక్రమార్క ఖండించారు. డీజి ల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బీఆర్స్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధాన మార్పులు, డీజీల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించా రుసింగరేణికి సంబంధించిన టెం డర్లు కానీ వాటికి సంబంధించిన ఫైళ్లు...తన వద్దకు గానీ రాష్ట్ర ప్రభు త్వం వద్దకు రావని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలు అం దించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు ఒక బోర్డు ఉందని, అది 105 ఏళ్ల నుంచి స్వయంప్రతిపత్తిలో పనిచేస్తోందని, అందులో సీనియర్ అధికారులు ఉంటారని, వారంతా ఒక స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటారని అని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు .వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాను అధిపతినని ఏది రాసినా చెల్లుతుందని అనుకుంటే సరైందికాదని ఆంధ్రజ్యోతి అధిపతి రాధాకృష్ణకు ఉద్దేశించి అన్నారు. 'రాధాకృష్ణ.. నువ్వు రాసింది అవాస్తవమని ఒప్పుకో...లేదంటే ఇది వ్యక్తిత్వ హననంగా పరిగణించాల్సి వస్తుంది. రాధాకష్ణ ఎవరి కళ్లల్లో సంతోషం కోసం, ఎవరిని ఆనంద పరచడం కోసం రాశాడో ఆయనకే తెలియాలిపెట్టుబడులు, కట్టు కథల విషపు రాతల రాధాకృష్ణ తనపై చేసిన ఆరోపణలు పూర్తి నిరాధారమైనవి, సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముం దుగా సైట్ విజిట్ చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టులో ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు అప్పగించడానికే ఇలా చేశారం టూ కట్టు కథనాలను, పిట్ట కథలను అల్లి వార్త ప్రచురించారని విమర్శించారుప్రభుత్వం, సింగరేణి మెనేజ్‌మెంట్,

# దేగ కళ్లు..ఏఐ కళ్లద్దాలు

మొదటి పేజి తరువాయి

తయారు చేసింది. ఈ పరికరం చూడటానికి సాధారణ కళ్లద్దాల్లా కనిపిస్తాయి.కానీ, వీటి వెనుక ఎంతో సాంకేతికత దాగి ఉంది. రద్దీగా ఉండే ప్రాం తాల్లో ప్రతి వ్యక్తి ముఖాన్ని ఈ కళ్లద్దాలు క్షణాల్లో స్కాన్ చేస్తాయి. ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్‌తో పనిచేసే ఈ కళ్లద్దాలు క్షణాల్లో సుమారు 65 వేల మంది పాత నేరస్థుల డేటా బేస్‌ను బేరీజు వేస్తుంది. ఒకవేళ ఎవరైనా పాత నేరస్థులు ఎదురుపడితే పోలీసులను అలెర్ట్ చేస్తుంది.కళ్లద్దాలు పెట్టుకున్న పోలీసు మొబైల్‌లో అవతలి వ్యక్తి వివరాలు డిస్‌ప్లే అవుతాయి. ఒక వ్యక్తి తన రూపాన్ని మార్చుకున్నా లేదా ముఖంపై ఎలాంటి మాస్కు ధరించినా గుర్తుపట్టడం ఈ కళ్లద్దాల ప్రత్యేకత. కళ్లద్దాల్లో థర్మల్ ఇమేజింగ్ సదుపాయమూ ఉంది. దీని ద్వారా ఎవరైనా దుస్తుల లోపల రహస్యంగా ఆయుధాలు లేదా ఇనుప వస్తువులు దాస్తే వాటిని కూడా కళ్లద్దాలు పసిగట్టి అలెర్ట్ చేస్తాయి. అలాగే.. కళ్లద్దాలకు అందే డేటా ఎక్కడా లీక్ కాకుండా ఎన్క్రిప్టెడ్ అయి ఉంటుంది ఢిల్లీ పోలీసులు మొదటిసారిగా ఉపయోగిస్తున్న ఈ సాంకేతికత భవిష్యత్తులో పోలీసింగ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది.ఉగ్ర కుట్ర భగ్నం.. 2.5 కిలోల ఆర్డీఎక్స్ స్వాధీనంగణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు శనివారం ఇంటెలిజెన్స్ అధికారులు ఉగ్ర కుట్రను భగ్నం చేశారు. ఉగ్ర మూకలు వేడుకల్లో దాడులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అం దుకుని పంజాబ్‌లో ఖలిస్థానీ సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్‌కు చెంది న ఐదుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.5 కిలోల ఆర్డీఎక్స్‌తోపాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను శరణ్‌ప్రీత్ సింగ్, దిల్జోత్ సింగ్ సైనీ, హర్మాన్, అజయ్, అర్ష్దీప్ సింగ్‌గా గుర్తించారు. అమెరికాకు చెందిన బబ్బర్ ఖల్సా గ్రూప్ వీరందరితో ఉగ్ర కుట్ర పన్నాయని తెలిపారు.

# కేటీఆర్ లీగల్ ఫైట్!

మొదటి పేజి తరువాయి

ప్రెసిడెంట్ కేటీఆర్ విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వీరు చేసిన వ్యా ఖ్యలను కేటీఆర్ తీ వ్రంగా పరిగణించా రుబాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డి మాండ్ చేశారు. ఎ లాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, నీచమైన రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే కేంద్రమంత్రి బండి సంజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు న్యాయస్థానంలో ఉన్నప్పటికీ... చట్ట వ్యతిరేకంగా మరోసారి నోరు పారేసుకున్నారన్నారని, ఈ మేరకు బండి సంజయ్, అరవింద్?లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారుబండి వ్యాఖ్యలు అవాస్తవమని. బండి సంజయ్‌కు పంపిన నోటీసులో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఆయన చేసిన ఆరోపణలను కేటీఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ జనవరి 23న నిర్వహించిన ప్రెస్ మీట్?లో కేంద్ర మంత్రి బండిసంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ఇప్పటికే బండి సంజయ్?పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారుఎంపీ ధర్మపురి అరవింద్?కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అరవింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు. కేటీఆర్ రాష్ట్ర అభివృద్ధికి, ఐటీ రంగ విస్తరణకు కషి చేసిన మాజీ మంత్రి అని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అని, అటువంటి వ్యక్తిపై ఎటువంటి సాక్ష్యాలు లేకుండా అడ్డగోలుగా మాట్లాడడం రాజకీయ కక్ష సాధింపేనని న్యాయవాదులు నోటీసులో వివరించారు.ఈ ఇద్దరు ఎంపీలు తమ వ్యా ఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేటీఆర్?కు బహిరంగంగా నిబంధనలు లేని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నోటీసు అందిన ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిత్వ హననానికి పాల్పడితే న్యాయపరంగా మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

మొదటి పేజి తరువాయి

గుండెలు పగిలేలా రోదిస్తున్న తీరు అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించింది. వారి పరిస్థితి ఏంటన్నది తెలియక క్షణక్షణం ఉత్కంఠ పెరుగుతోంది. సాధారణ ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి రాకపోవడం, దట్టమైన పొగ కార ణంగా అగ్నిమాపక సిబ్బంది లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో అధికారులు అత్యాధునిక రోబో ఫైర్ మిషన్ ను రంగంలోకి దించారు. రోబో సాయంతో మంటలను అదుపు చేసేందుకు విఫలయత్నం చేశారు. మరోవైపు భవనం లోపలికి వెళ్లే దారి లేకపోవ డంతో, జేసీబీల సాయంతో గోడలను పగులగొట్టి వెంటిలేషన్ కల్పించే ప్రయత్నం చేశారు. కేంద్ర విపత్తు నిర్వహణ దళం బృందాలు, హైడ్రా సిబ్బంది ఆక్సిజన్ మా స్కులతో లోపలికి వెళ్లేందుకు సాహసోపేతమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.అర్ధ రాత్రి దాటిన మంటలు అదుపులోకి రాలే దు. ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. న్యాయవాది రామారావు ఇమ్మనేని ఫిర్యాదు మేర కు కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా జనసాంద్రత మధ్య గో డౌన్ల నిర్వహణకు అనుమతి ఎలా ఇచ్చారని జీహెచ్ఎంసీ కమిషనర్‌పై ఆగ్ర హం వ్యక్తం చేసింది. ఇది ప్రమాదమా లేక అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యమా అని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలు, నిబంధనల ఉల్లంఘనే ఈ ప్రమాదానికి కారణమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించింది.

# కేసీఆర్, కేటీఆర్
# నా ఛాలెంజ్‌కు సిద్ధమా?

మొదటి పేజి తరువాయి

దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్? ఆరోపించారు. గతంలో కేసీఆర్ కుటుంబమే దోచుకుంటే...కాంగ్రెస్? పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారన్నారని విమర్శించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని ఉప ముఖ్యమంత్రి భట్టి చెబుతున్నారని...సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలిపారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే... గుజరాత్?ను ఎందుకు లాగుతున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని.. ఆ సంస్థలో దోచుకున్న సొమ్ముతోనే బీఆర్ఎస్ పార్టీని ఇన్నాళ్లు నడిపించారని పేర్కొన్నారు. రూ.42వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుని సింగరేణిని అప్పుల పాల్జేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు.. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మంతా దారి మళ్లించడం పరిపాటైందన్నారు. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలేనని...మా భాగోతం మీరు బయటపెడితే... మీ భాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# వారికి ఏం క్రెడిట్‌ఉంది

తిరుపతి : 'గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. నన్ను అక్రమంగా అరెస్టు చేశారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛా ఇవ్వలేదు. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. స్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడు ప్రెస్?మీట్లు పెట్టి వారి క్రెడిట్? చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్? చోరీ అంటున్న వారికి ఏం క్రెడిట్? ఉంది?' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదని, నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారని అన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో శనివారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సాలిడ్? వేస్ట్? మేనేజ్?మెంట్? ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తులను పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ వారిని సన్మానించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ ఏడాది క్రితం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ను ఉద్యమంలా ప్రారంభించామన్నారు. స్వచ్ఛాంధ్ర అనేది ప్రభుత్వ కార్యక్రమం కాదని, మన జీవన విధానం కావాలన్నారు. అందుకే ప్రతి నెలా మూడో శనివారం తనతో సహా నేతలు, అధికార యంత్రాం గం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మొత్తం రూ.573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామన్నారు. చెత్త నుంచి విద్యుత్? తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో ఇప్పటికే వచ్చాయ న్నారు. వచ్చే నెలలో కర్నూలు, రాజమండ్రి, కడప, నెల్లూరుల్లో కూడా పిపిపి మోడల్?లో వేస్ట్? టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేపడుతున్నామని, రెండేళ్లలో వీటిలో ఉత్పత్తి మొదలు పెడతాయని తెలిపారు. విజ యవాడ, తిరుపతిలో కూడా వేస్ట్? టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయ న్నారు. ఇవి కార్య రూపం దాల్చితే ప్రజలకు డంపింగ్? యార్డ్? సమస్య ఉండదని తెలిపారు. సంపద తయారీ కేంద్రాలను 10,790 వరకు ఏర్పాటు చేశామని, స్వయం సహాయ సంఘాల భాగస్వామ్యంతో కంపోస్ట్? తయారు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 1.12 కోట్ల టన్నుల చెత్తను మార్చిలోపు పూర్తిగా తొలగిస్తామన్నారు. 13 నగరాల్లో రోడ్ల శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా 71 భారీ సర్వీసింగ్? మిషిన్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి గాలేరు-నగరి రిజర్వాయర్?కు, నగరికి కృష్ణా జలాలు తీసుకొస్తామన్నారు. తన మిత్రుడు గాలి ముద్దుకృష్ణమనాయుడి నియోజకవర్గమైన నగరిని కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు.

# అమెరికాలో మంచు బీభత్సం

మొదటి పేజి తరువాయి

9 వేల విమాన సర్వీసులు రద్దయ్యాయి. డల్లాస్, చికాగో, న్యూయార్క్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో మంచుకుప్పలు పేరుకుపోయాయిఅత్యవసర పరిస్థి తుల దృష్ట్యా అమెరికన్ ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. దేశంలో ప్రస్తుతం మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంచు తుపాను ధాటికి దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటం, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా నిలిచింది. దీంతో లక్షలాది ఇళ్లు చీకటిలో మగ్గి పోతున్నాయి. పౌరులు తమ ఇళ్లలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూ చించింది. రోడ్లపై మంచు ఢీకొంటున్నాయి.తాజాగా మిచిగాన్‌లోని హైవేపై ఏకంగా 100కు పైగా వాహనాలు ఒకేసారి ఢీకొన్నాయి. పలు చోట్ల వాహ నాలు మంచులో కూరుకుపోవడంతో ప్ర యాణికులు గంటల తరబడి రహదారులపైనే చిక్కుకుపోతున్నారు. ముఖ్యంగా లూసియానా, మిసిసిపీ, టెన్నెసీ వంటి ప్రాంతాల్లో రోడ్లపై భారీగా మంచు పేరుకుందని, ఆయా రాష్ట్రాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



## ఐనవోలు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పోలపల్లి శివశంకర్ రెడ్డి



ఐనవోలు,24 జనవరి, తరంగాలు: హన్మకొండ జిల్లా, ఐనవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నరసింహులగూడెం గ్రామ సర్పంచ్ పోలపల్లి శివశంకర్ రెడ్డి ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధికారికంగా ప్రకటించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామ పంచా యతీల బలోపేతం, సర్పంచుల సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలపల్లి శివశంకర్ రెడ్డి నాయకత్వంలో ఐనవోలు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

### బర్త్ వేడుకల్లో పాల్గొన్నా మండల యువ నాయకుడు గ్రామ పార్టీ అధ్యక్షులు



చెన్నారావుపేట జనవరి 24 తరంగాలు

చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రంజాన్ చోటామియా కుమారుడు సిక్కి బర్త్డే వేడుకలో ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి. ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి. బర్త్డే ఘనంగా నిర్వహించి. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సమ్మెట యాకయ్య, సమ్మెట హరీష్, గర్నెపెల్లి జైపాల్, గొల్లపల్లి స్వామి, పప్పు ప్రకాష్, పోగుల రిత్విక్, పోగుల. తరుణ్ తేజ్, పోగుల నితేష్, తాటికొండ రాకేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

### తాటిచెట్టు పైనుంచి జారీ పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి.



వర్ధన్నపేట, జనవరి 24, తరంగాలు:ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారీ పడి గీత కార్మికుడికి తీవ్రగాయాల య్యాయి. ఈ సంఘటన మండ లంలోని ల్యాబర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ల్యాబర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాల్లం సుధాకర్ గౌడ్ రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కారు. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ టంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

పరామర్శించిన కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలైన గీత కార్మికుడు నాల్లం సుధాకర్ గౌడ్ ను కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు. ల్యాబర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాడిచెట్టు పైనుంచి కిందపడి ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళపెల్లి నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మేరుగు విరస్వామి గౌడ్, గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్, మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్, ల్యాబర్తి సొసైటీ అధ్యక్షులు బత్తిని రాజబాబు గౌడ్ ఎంజిఎం ఆసుపత్రికి వెళ్లి సుధాకర్ గౌడ్ ను పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

### గ్రామపంచాయతీ సిబ్బంది

## వెంకన్న ఆకస్మిక మృతి



నర్సింహులపేట, జనవరి 24 తరంగాలు నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన జల్లె వెంకన్న శనివారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఉదయం తన నివాసంలో ఉన్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. కుటుం బ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గ్రామపంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించిన వెంకన్న ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# బీఆర్ఎస్ నేతల అహంకారపు మాటలు న్యాయ వ్యవస్థను దిక్కరించడమే

### తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి,జనవరి 24, తరంగాలు ప్రతినిధి. బీఆర్ఎస్ నేతల అహంకారపు మాటలు న్యాయ వ్యవస్థను దిక్కరించడమేనని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మీడియా తోమాట్లాడుతూ కేటీఆర్ పరమ పవిత్రుడుగా మాట్లాడుతున్నాడు. కవిత ఫోన్ ఎందుకు ట్యాప్ చేశారో సమాధానం చెప్పాలనికాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఫోన్ ట్యాపింగ్ పైవిచారణజరుపుతోందని,ఇందులో ఎలాంటి రాజకీయకక్ష సాధించలేదు. తెలంగాణలో కేసీఆర్ ఫామ్ హౌస్ పాలనజరిగింది. రాబందుల మాదిరిగ తెలంగాణనుదోచుకున్నదెవరు? మీరు అవినీతి చేయలేదని నిరూపిస్తారా? .తామునిరూపిస్తామని,మీరు సిద్ధమేనా?తెలంగాణకు మీరు జమిలిదొంగల్లా, దోచుకున్నారనిపార్టీ ఫండ్ కోసం ఎవర్ని బెదిరించారో తెలీదా?మీ పార్టీ ఫండ్ 800 కోట్లు ఎలా అయ్యింది? నికర ఆస్తుల విలువ ఈసీకి ఇచ్చిన అఫిడవిట్లో చెక్ చేసుకోవాలని. ఉద్యమాలు అందరూ చేస్తే దాన్ని క్రెడిట్ తీసుకోలేదా మీరు..?ప్రభుత్వంలో మీరే కీ రోల్ ఉన్నారు? అసలు మీ మీదఎందుకుఅవినీతిఆరోపణలువస్తున్నాయి. ఆనాటి హోంమంత్రి అలీమీదఎందు కురావడంలేదు. ముఖ్యమంత్రి-మంత్రులు కలిసి ఉన్న తీరుని చూసి కాళకేయల మాదిరిగా మీరు చేస్తున్న ప్రయత్నాలను ఎవరూనమ్మరు. ఏంసాధించాలని ఫోన్లు ట్యాపింగ్ చేశారు. ఈ కేసులోఅధికారులు మీ పేర్లు ఎందుకు చెబుతున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజల్లో కాంగ్రెస్ పాలన ఆదరణ కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన హెచ్చరించారు.

# బ్రహ్మంగారి గుడి తండా నుంచి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరిక



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 24, తరంగాలు:బ్రహ్మంగారి గుడి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాధవత్ సక్రు, గుగులోతు లక్ష్మణ్ తండాకు చెందిన బీజేపీ నాయకులు సంపత్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి అధికారికంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరచారి, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, సింగంశెట్టి మధుకర్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. చేరికల కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగగా, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగాపురంలో విషాద ఘటన..

### బాధిత కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆర్థిక సాయం-గ్రామ పెద్దల చొరవతో రూ.15,000 అందజేత

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 24, తరంగాలు:రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల రైలు కింద పడి మృతి చెందిన భూక్యా రమేష్ శారదల కుమారుడు భూక్యా కృష్ణ కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ భారతమ్మ నాయకత్వంలో గ్రామ పెద్దలు కలిసి బాధిత కుటుంబానికి రూ. 15,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆకస్మికంగా కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యంలో వారి బాధను కొంతైనా తేలికపరచాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన మేరకు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందునూరి మహేష్, మాలోత్ జనార్ధన్, భూక్యా రఘు, బొట్టు రమేష్, భూక్యా వీరన్న, భూక్య లింగ్య, రాజేందర్, బాలాజీ, విజయ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ సేవాభావాన్ని అభినందిస్తూ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.



# తన సేవలతో అధికార పార్టీ కి వణుకు పుట్టిస్తున్న రాష్ట్ర మిషన్ భగీరథ



### మాజీ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జనవరి 24 తరంగాలు ప్రతినిధి

తలకొండపల్లి మండలంలో పడమటితండాగ్రామపంచాయతీ పట్లావత్ లింగం సన్నాఫ్ దుదియా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి స్లాబ్ నిర్మాణం స్టీల్. సిమెంట్ ఇవ్వడంజరిగింది. ఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్. సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులను ఏలాంటి అధికారం లేకున్నా తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి ఎంతోమంది నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. లో వార్డ్ నెంబర్ రవికుమార్. రెండో వార్డ్ లక్ష్మి రాములు. నాణ్య లాలు బిచ్చ నాయక్. చందు. హనుమంతు. డాక్య శంకర్. రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరుమృతులకుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

### - ఉప్పల వెంకటేష్ సహకారంతోఆర్థికసహాయం

కల్వకుర్తి జనవరి 24 తరంగాలు ప్రతినిధికల్వకుర్తి నియోజకవర్గం ఎల్లికట్ట గ్రామం ఇద్దరు మృతుల కుటుంబాలు జంగయ్య మరియు జంగమ్మఅనారోగ్యంతోమరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎల్లికట్ట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులద్వారాతెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్





చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ యాకాలభీమయ్య,ఉపసర్పంచ్ బలగం కేశవులు ,కంఠం రవి, కృష్ణ,ఆంజనేయులు,బాలరెడ్డి,సత్యం,మల్లేష్,శాంతిరెడ్డి,చంద్రయ్య,చెన్నయ్య,లక్ష్మయ్య ,వెంకటయ్య,రవి,తిరుపతి,రమేష్,శిశేంద్రి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసిపి అధికార ప్రతినిధి శ్యామల ఖమ్మం రాక

### వైసిపి కార్యకర్తలను పరామర్శించనున్న శ్యామల

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు : వైఎస్ఆర్ సీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సినీనటి అరె శ్యామల నేడు ఖమ్మం రానున్నారు. జగన్ జన్మదిన సందర్భంగా వైసిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులకు జైలుకు వెళ్లి తిరిగి బెయిల్ పై విడుదల అయిన కార్యకర్తలను పరామర్శించనున్నారు. వైయస్సార్ కాలనీలో నేటి ఉదయం 10 గంటలకు పర్యటించి కార్యకర్తలను ఓదార్చనున్నారు. శ్యామల రాక సందర్భంగా ఖమ్మం వైసీపీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున శ్యామలకు స్వాగతం పలకనున్నారు.



అనంతరం జరిగే కార్యక్రమంలో శ్యామల ప్రసంగించనున్నారు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి బలమైన క్యాడర్ ఉండటంతో జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు శ్యామల ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఖమ్మం పర్యటన అనంతరం శ్యామల నూజివీడు నియోజక వర్గం చిన్నంపేట చేరుకొని మధ్యాహ్నం అక్కడ వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. శ్యామల పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 25, జనవరి 2026


# కేసముద్రంలో 151 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## బస్ స్టేషన్, పాలిటెక్నిక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణాలతో మండలానికి రూపురేఖలు మారనున్నాయి.





కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.24,తరంగాలు :మండల కేంద్రంలో 151 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,సీతక్క, వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో 23 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, 4 కోట్లతో నూతన బస్ స్టేషన్, 60 కోట్లతో పాలిటెక్నిక్ కాలేజీ భవనం, 2 కోట్లతో సేవలాల్ సంత్ బంజారా భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే కేసముద్రం మున్సిపాలిటీలో 61.86 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రారంభించారు.అదేవిధంగా గీతా వృత్తిదారులకు 53.40 లక్షల విలువైన కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు రోడ్ సేఫ్టీ క్లబ్ లోగోను మంత్రులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు, గిరిజన ప్రాంతాల్లో అదనంగా వెయ్యి ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.గత రెండేళ్లలో ఆర్టీసీకి ప్రభుత్వం 9 వేల కోట్లు చెల్లించిందని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. కేసముద్రం బస్ స్టేషన్ భూమికి సంబంధించిన కోర్టు కేసులను పరిష్కరించి ఈ రోజు శంకుస్థాపన చేయడం ఆనందకరమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్ మార్కెట్ చైర్మన్ ఘంటా సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ రావుల మురళి, నీలం దుర్గేష్, చిలువేరు సమ్మి గౌడ్, తదితరలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## లైన్మెన్ నిర్లక్ష్యంతోనే రైతు మృతి చెందాడు

**లైన్మెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**
**ప్రభుత్వపరంగా రైతును ఆదుకోవాలి**
**పునరావృతం కాకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలి**



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24,(తరంగాలు):లైన్మెన్ నిర్లక్ష్యంతో మృతి చెందిన రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేం ద్రంలో సోమయ్య మాట్లాడుతూ మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన పెండ్యాల బిక్షపతి పొలంలో నీరు పెట్టడానికి వెళ్లి, కరెంటు పోవడంతో ట్రాన్స్ఫర్ కూడా వెళ్లి చూడగా, ఫీజు పోవడంతో, జూనియర్ లైన్మెన్ కు ఫోన్ చేసి, ఫీజు పోయింది సార్ అని చెప్పగా, జూనియర్ లైన్ మెన్ ఎల్ సి తీసుకున్న ఫీజు వేసుకొని రైతుకు చెప్పగా, రైతు ఫీజు చేస్తున్న క్రమంలో , లైన్మెన్ ఎల్ సి రిటర్న్ ఇవ్వడంతో రైతు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన లైన్మెన్ కుమారస్వామిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫారం ఫీజు పోయిందని జూనియర్ లైన్మెన్ కు రైతు సమాచారం అందించడంతో, నేను వెలసి ఇస్తాను ఫీజు వేసుకోమని రైతుకు చెప్పడంతో రైతు ఫీజు వేయడానికి ట్రాన్స్ఫారం దగ్గరికి వెళ్లడంతో, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లైన్మెన్ కరెంట్ సప్లై చేయడంతో, రైతు విద్యుత్ ఘాతకంతో కింద పడడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. రైతు మృతికి కారణమైన లైన్మెన్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మరల పునరావృతం కాకుండా పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుకు న్యాయం చేయని పక్షంలో తీవ్రమైన తీవ్రమైన పరిణామం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య ఉన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ పోరు-కాంగ్రెస్‌లోకి వలసల జోరు

**చేరికల' జోరుతో ' కారు బేజారు.. 4వ వార్డులో గులాబీకి షాక్**

‘ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు : ఏదులాపురం మున్సిపాలిటీ : ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.



## విద్యుత్ లైన్మెన్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24(తరంగాలు): మండలంలోని ఉప్పు గల్లులో గ్రామం లోపోలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతు పెండ్యాల బిక్షపతి (39)ట్రాన్స్ఫార్మర్ పై ఫీజు కొట్టేయడంతో.. జై ఎల్ ఎం కు న వ మా చా ర ం లై న్మె న్ క ు వ మా ర స్వా వి ు కి సమాచారం ఇచ్చిన జె ఎల్ ఎం శ్రీనివాస్ ఎల్ సి ఇచ్చి ఫీజు వైర్ రైతును వేసుకోమన్న జె ఎల్ ఎం.జె ఎల్ ఎం కు సమాచారం ఇవ్వకుండానే రిటర్న్ ఎల్సీ ఆన్ చేసిన లైన్మన్విద్యుత్ షాక్ తో కిందపడ్డ రైతుచికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందాడని వైద్యుల వెల్లడిపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**జిల్లా అధ్యక్షుడు నూతిసత్యనారాయణ గౌడ్**




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు : ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ అనుభూతిపరులు పోటీ చేస్తున్నారని వారి అందరికీ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు సహకరించి ఓటు వేయాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని , భవిష్యత్తులో సామాజిక న్యాయం పాటిస్తూ నియామక ప్రక్రియలు ఉంటాయని అన్నారు. ఫిబ్రవరి నెలలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో న్యాయవాదుల ముఖాముఖి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులతో సమన్వయం చేసుకొని న్యాయవాద సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ కౌన్సిల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని న్యాయవాదులకు వివరించారు. సామాజిక న్యాయం పాటిస్తూ పి పి నియామకాలు చేపట్టాలని పలువురు న్యాయవాదులు జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లారు దానికి అతను సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ సూర్యదేవర బాలకృష్ణ, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్, జాయింట్ కన్వీనర్ ఆవుల అనురాధ, సీనియర్ న్యాయవాది బత్తుల బసవన్నయ్య, ఆర్.ఎల్. ఎన్ శాస్త్రి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర స్వరూప్, మాజీ సెక్రటరీ బసవయ్య, నాదెండ్ల వెంకటలక్ష్మి, మద్దెల వెంకటేశ్వర్లు, డోన్వన్ వెంకీయ, నూతలపాటి అప్పారావు, పంబ నాగేశ్వరరావు, యాకూబ్ డోన్వన్ దుర్గ, గుడిసెఅనిల్, అద్దంకి మధు , గజ్జి నరసింహ యాదవ్, ఎరుపుల ప్రవీణ్ భారీ సంఖ్యలో జూనియర్ సీనియర్, మహిళా న్యాయవాదు పాల్గొన్నారు.




## పాఠశాల అభివృద్ధి అనేది గ్రామాభివృద్ధికి మైలురాయి వంటిది

**తహసిల్దార్ రమేష్ బాబులి**




నర్సింహులపేట, జనవరి 24 తరంగాలు నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో దాతల సహకారంతో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పిల్లలు సుమారు 50 మందికి 25 వేల రూపాయల విలువ చేసే టిషర్ట్స్ మరియు స్కర్ట్స్ దాత పాతూరి పెద్ద వెంకటరెడ్డి సహాయంతో అందజేసినారు. ఇటీవల మరణించిన వెంకట్ రెడ్డి వారి అక్కగారైన ఏలేటి సుగుణ దేవి గారి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉచితంగా టీషర్ట్స్ మరియు స్కర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి అనేది చాలా ముఖ్యమైన అంశమని, గ్రామంలో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దాతల సహకారం మర్చిపోలేనిదని తెలిపారు.ఇటీవల గ్రామంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎర్ర పూర్ణచందర్ గారిని తహసిల్దారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ మరియు దాత పాతూరి పెద్ద వెంకట్ రెడ్డి మరియు స్థానిక 6వవార్డు మెంబర్ మంచాల శ్రీశైలం,3వార్డు సభ్యులు నాగిరెడ్డి సునీల్ మరియు మాజీ ఎంపిటిసి సభ్యులు పాతూరి రమేష్ రెడ్డి , మాజీ సర్పంచులు హెచ్ వెంకన్న,మేకల వెంకన్న ,మాజీ స్కూల్ చైర్మన్ చిర్ర కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు కుంభాల లింగయ్య,చిలువేరు అబ్బాసాయిలు ,దారం వేదయ్య , చిర్ర యాకన్న , చిదిమిళ్ళ యుగంధర్ ,భూక్య వీరు నాయక్ ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మం మేయర్ పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు : ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కు చెందిన ప్రజలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరై మేయర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ప్రజల ప్రేమాభిమానాలు తనకు నగర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వేడుకల్లో పూలభోకే లతో కేక్ కట్టింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, అభిమానులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది.

## పొన్నెకల్లులో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

### పనులను దగ్గరుండి పర్యవేక్షించిన సర్పంచ్ కోటి శ్రీను



ఖమ్మం రూరల్, జనవరి 24 (తరంగాలు ) : పొన్నెకల్లు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ కోటి శ్రీను తెలిపారు. గ్రామం నుంచి ఆర్ఎంపుల వెళ్లే రహదారికి ఇరువైపులా అల్లుకున్న ముళ్లపొదలను కంపచెట్లను శనివారం జెసిబి సాయంతో తొలగించారు. రహదారుల వెంట కంపచెట్లను తొలగించడమే కాకుండా గ్రామంలోని సైడ్ కాలువలలో మురుగుని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు గ్రామంలో ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. రహదారిలో పాఠశాల బస్సులు గ్రామంలోని రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేయడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



కల్వకుర్తి జనవరి 24తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన సింగ జోగి నడిపి జంగయ్య అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పట్టణ అధ్యక్షుడు లలిత శ్రీకాంత్ రెడ్డి వారిఇంటిక ి వెళ్లిఆర్థిక సహాయం8000చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగాఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నేరటిపద్మచిన్న.చిత్తరి శ్రీను.ఈశ్వర్. కరణ్.జనార్దన్.చిరంజీవి. జహంగీర్.మందుల సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరానికి రూ.5,929 కోట్ల నిధులివ్వండి

అమరావతి: పోలవరం ప్రాజెక్టుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం కేటాయించిన నిధుల్లో మూడో విడత అడ్వాన్సుగా రూ.5,929 కోట్లు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్? అధికారులు కేంద్రాన్ని ఇప్పటికే కోరారు. ఈ అంశం కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖల పరిశీలనలో ఉంది. ప్రస్తుత బడ్జెట్?లో ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల్లో కేంద్రం ఇప్పటికే రెండు విడతలుగా అడ్వాన్సు నిధులిచ్చింది. వీటిలో రాష్ట్రం 80% పైగా ఖర్చు చేసింది. బడ్జెట్?లో కేటాయించిన నిధులు మూడో విడత ఇవ్వాలంటూ లేఖ రాసింది. ఈ నిధులిచ్చే విధానాన్ని మార్చాలని కేంద్ర అధికారులు తొలుత భావించారు. ఇప్పుడు ఆ విధానం మారిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, ఇప్పటి వరకు ఇస్తున్న సింగిల్? నోడల్? ఖాతా విధానాన్నే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్? అధికారులు తాజాగా లేఖ రాశారు. దీంతో మూడో విడత అడ్వాన్సు నిధులు కేంద్రం నుంచి రానున్నాయి.

'సింగిల్? నోడల్?' కాకుంటే ఇబ్బందికేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆర్థికశాఖ రెండు విధానాల్లో (స్పర్శ్? విధానం, సింగిల్? నోడల్? ఏజెన్సీ) నిధులు విడుదల చేస్తోంది. ఇంతవరకు పోలవరం ప్రాజెక్టుకు సింగిల్? నోడల్? ఖాతా విధానంలోనే నిధులిచ్చింది. ఇప్పుడు దీన్ని మార్చి స్పర్శ్? నమూనాలో విడుదల చేస్తామని పేర్కొంది. ఇందుకు పోలవరం, రాష్ట్ర ఆర్థిక శాఖల అధికారులు సమ్మతించలేదు. ఈ ఏడాది జూన్? వరకు పోలవరంలో పనులు ముమ్మరంగా సాగనున్నాయని, నిధులు అత్యవసరమని జలవనరుల శాఖ ఇంజినీర్? ఇన్? చీఫ్? కేంద్రానికి శనివారం లేఖ రాశారు. ఇప్పుడు స్పర్శ్? విధానానికి మారిస్తే ఆ విధివిధానాలన్నీ పూర్తి చేసేందుకు సమయం పడుతుందని, పేర్కొన్నారు. ఏమిటీ సింగిల్? నోడల్? ఏజెన్సీ విధానంఈ విధానంలో కేంద్రం తొలుత నిధులు కేటాయించి, తర్వాత వాటిని రాష్ట్రానికి విడుదల చేస్తుంది. ఈ పథకం అమలు చేసే ఏజెన్సీ జీరో బ్యాలెన్సు నిధులతో సింగిల్? నోడల్? ఖాతా నిర్వహిస్తుంది.

# భారతరత్న కర్పూరి ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయం

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### ఖమ్మంలో ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు :నాయి బ్రాహ్మణ సమాజ ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయమైనవని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కొనియాడారు. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు శనివారం ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని కర్పూరి ఠాకూర్ నాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్పూరి ఠాకూర్ తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితం చేశారని తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం కల్పించేందుకు చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల పాలిట నిజమైన ప్రజానాయకుడిగా కర్పూరి ఠాకూర్ నిలిచారని కొనియాడారు.మాజీ ముఖ్యమంత్రి ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు తుపాకుల కృష్ణ, శ్రీపతి రామనాథం, ప్రచార కార్యదర్శి ఇల్లందుల కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గరిడేపల్లి నవీన్, ఈసీ మెంబర్ మాదారపు బిక్షంతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కర్పూరి ఠాకూర్ నాయి ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు. జై నాయి జై జై నాయి. నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.



# అంగన్వాడీల్లోనే మెరుగైన సదుపాయాలు

### ఎర్రగడ్డ తండా, కొత్తూరు గ్రామాల్లో పిల్లలకు దుస్తుల పంపిణీ...



పాలేరు ఆర్సీ,24 జనవరి (తరంగాలు ) : అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని పాలేరు సెక్టార్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు. శనివారం ఎర్రగడ్డ తండా గ్రామంలో నిర్వహించిన అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల అనసూర్య, ఉపసర్పంచ్ కూడావత్ హరిబాబు హాజరై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో విద్యను అభ్యసించే చిన్నారులకు ప్రభుత్వం ఒకే రకమైన దుస్తులు ఉండాలని, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా ఏకరూప దుస్తులు ఉంటే పిల్లలు ఆసక్తితో పాఠశాలకు వస్తారని ప్రభుత్వం ఒక మహోన్నతమైన లక్ష్యంతో పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా వైస్ సర్పంచిగా ఎంపికైన ప్రజాప్రతినిధులను అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ తండా దుబ్బ తండ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అనంత్, అంగన్వాడీ టీచర్లు బద్రి భాయ్, భారతి, అనురాధ, వివో నాగమణి, ఆశా వర్కర్ పుల్లమ్మ, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అదే సెక్టార్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోడిగా నీలకంఠం, ఉప సర్పంచ్ లోడిగా వెంకటరమణ లు పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పుష్పలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించబడుతుందని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం జ్యోతి, టి అనురాధ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి-మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతుల ఆవిష్కరణ

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24 తరంగాలు :

ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు /సెక్రటరీ ),మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

